# Official Spokesperson's response to media queries on remarks made by President of the United Nations General Assembly with respect to the Indian Union Territory of Jammu and Kashmir

May 28, 2021

# భారత కేంద్ర పాలిత ప్రాంతం అయిన జమ్ము అండ్ కాశ్మీర్‌కు సంబంధించి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

మే 28, 2021

**భారత కేంద్ర పాలిత ప్రాంతం అయిన జమ్ము అండ్ కాశ్మీర్‌కు సంబంధించి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి ఈ విధంగా పేర్కొన్నారు:**

"పాకిస్థాన్‌లో ఇటీవలి పర్యటన సందర్భంగా ఐక్యరాజ్యసమితి (యూఎన్) జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ (పీజీఏ) వోల్కాన్ బోజ్కిర్, భారత కేంద్ర పాలిత ప్రాంతం అయిన జమ్ము అండ్ కాశ్మీర్‌కు సంబంధించి చేసిన అవాంఛిత ప్రస్తావనలను మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము.

ఈ సమస్యను యూఎన్‌లో మరింత బలంగా లేవనెత్తడం అనేది పాకిస్థాన్ "నైతిక బాధ్యత" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆమోదనీయం కాదు. అదేవిధంగా ఈ అంశాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర పరిస్థితులతో పోల్చడానికి ఎటువంటి ఆధారం లేదు.

యూఎన్ జనరల్ అసెంబ్లీ ప్రస్తుత ప్రెసిడెంట్ ఈ విధమైన తప్పుదోవపట్టించే అలాగే పక్షపాతపూరిత వ్యాఖ్యలు చేయడం అనేది, ఆయన నిర్వర్తిస్తున్న విధులకు తీవ్రమైన అన్యాయం చేసినట్లు అవుతుంది. పీజీఏ యొక్క ధోరణి నిజంగా దురదృష్టకరం, అలాగే ప్రపంచ వేదికపై ఆయన స్థాయిని ఇది దిగజారుస్తుంది."

**న్యూఢిల్లీ**

**మే 28, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.